भारतीय गैर न्यायिक

एक सौ रुपये Rs. 100

रु. 100 ONE HUNDRED RUPEES

सत्यमेव जयते

भारत INDIA

INDIA NON JUDICIAL

ఆంధ్రప్రదేశ్ आन्ध्र प्रदेश ANDHRA PRADESH

CW 531123

SL No. 17053 Date 26/9/2022 Rs.100/-

Sold To... ఎర్రగుంట శ్రీనివాస్ రెడ్డి s/o నాగిరెడ్డి నెల్లూరు

For Whom... స్వంతం

K.V. MASTANAMMA
Licenced Stamp Vender
L.No. 0917020/2012
R.L.No. 0917003 of 2021-2023
10/1/393, Santhapet, Nellore.
Cell : 8790053391

ప్రకటనకు సంబంధించిన ఒప్పంద పత్రము

ఈ ప్రకటనకు సంబంధించి ఒప్పంద పత్రము యీ దినము అనగా **2022**వ సంవత్సరం సెప్టెంబరు **26** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం, దర్గామిట్ట, పోలీస్ పెరేడ్ మైదానమునకు ఎదురుగా గల దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ (ఇకపై వారి వారసులు అధికృతులు అనుమతిదారులతో కలిపి యజమానులుగా పిలవబడుదురు.) మొదటి పార్టీ గాను,

నెల్లూరు నగరం, స్టోన్‌హౌస్‌పేట, లక్ష్మీపురం, డోరు నెం.**3-1-565**రు కాపురస్థుడైన ఎర్రగుంట నాగిరెడ్డి గారి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి ప్రొప్రైటర్ శ్రీ యాడ్స్ (యికపై వారి వారసులు ఆధీకృతులు, అనుమతిదారులతో కలిపి అడ్వర్‌టైజర్‌గా పిలువబడుదురు). రెండవ పార్టీ గాను, వుంటూ వ్రాసుకొన్న అగ్రిమెంటు.

అడ్వర్‌టైజర్ గారు **1**వ వారి దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల తూర్పు ఈశాన్య భాగమున కళాశాలకు చెందిన ఖాళీ స్థలము నందు వ్యాపారమునకు సంబంధించిన ప్రకటనను ఏర్పాటు చేసుకొనుటకు అవసరమైన ఏర్పాట్లతో బోర్డును వుంచుకొనుటకు అనుమతి కోరడం జరిగినది.

అందుకు గాను అడ్వర్‌టైజర్ గారు ఒప్పంద తేదీ నాడు ఒక సంవత్సరమునకు గాను రూ.**70,000/-**లు (అక్షరములా డెబ్బై వేలు రూపాయలు) వారికి అద్దె చెల్లించుటకు అంగీకరించినారు.

అడ్వర్‌టైజర్
Y.S. [signature]

యజమాని
[signature] 26/9
దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ
మహిళా కళాశాల ప్రిన్సిపల్

సదరు అడ్వర్‌టైజర్ గారు నెల్లూరు నగరం, నవాబుపేట, ఇండియాన్ బ్యాంక్ వారి నెం.609264రు గల చెక్కు ద్వారా చెల్లించినారు. ఆ విధముగా వారు తే26-09-2022ది నుండి తే25-09-2026ది వరకు నాలుగు (04) సంవత్సరములు ఒప్పందం జరిగినది. ప్రతి సంవత్సరం అద్దెను చెక్కు లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో చెల్లించుటకు అంగీకరించినారు.

1. అడ్వర్‌టైజర్ గారు అవసరమైన అనుమతులు పొందిన తరువాత యజమానికి సంబంధించిన ఖాళీ స్థలము నందు 70×30 మరియు 25×25 కొలతలు గల బోర్డును ఏర్పాటు చేసుకొని అడ్వర్‌టైజింగ్ చేసుకొనుటకు ఏర్పాటు చేసుకోవలసి వుంటుంది.
2. ఈ విధముగా బోర్డు ఏర్పాటు చేసుకొనుటకు అవసరమైన ఖర్చులు, బోర్డు చార్జీలు, అడ్వర్‌టైజర్ గారే భరించవలసి వుంటుంది. బోర్డుకు అవసరమైన ఖర్చులు కూడా వారే భరించుకోవలెను. అందుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర, స్థానిక పన్నులు కూడా వారే చెల్లించుకోవలెను.
3. సదరు బోర్డుకు అవసరమైన విద్యుత్తు దీపాలు కూడా ఎ.పి.ట్రాన్స్‌కో వారి అనుమతి పొందిన తరువాతే వారు అమర్చుకోవలసి వుంటుంది. అందుకు సంబంధించిన విద్యుత్తు చార్జీలు కూడా వారే చెల్లించుకోవాలి. యజమానికి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్‌టైజర్ గారు విద్యుత్తు సంస్థ నుండి విడిగా మీటర్ తీసుకొని అమర్చుకొనవలెను.
4. ఒకవేళ మునిసిపల్, పంచాయితికు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వారు సదరు బోర్డు ఏర్పాటు చేయుటకు విరోధించినచో అడ్వర్‌టైజర్ గారు చెల్లించిన అడ్వాన్సు మొత్తమును అడ్వర్‌టైజింగ్ యజమాని గారికి తిరిగి చెల్లించవలెను. ఒప్పందము కూడా రద్దు అగును.
5. ప్రతి మూడు సంవత్సరములకు 15% చొప్పున అద్దె పెంచబడును.
6. సదరు బోర్డుపై అడ్వర్‌టైజర్ గారి ప్రకటనలు తప్ప మరే యితర వ్యక్తుల లేదా సంస్థల ప్రకటనలు ప్రకటించరాదు.
7. కళాశాలకు గాను ఒక ప్రత్యేక బోర్డును ఈశాన్య భాగములో ఏర్పాటు చేయవలెను.
8. అడ్వర్‌టైజర్ గారు ప్రస్తుతం వినియోగించుచున్న భూమి పై సర్వ హక్కులు శాశ్వతముగా యాజమాన్యం వారివిగా చెల్లును.
9. చట్ట విరుద్ధమైన ఎటువంటి నోటీసులను సదరు బోర్డు నందు ప్రకటించరాదు.
10. ఎటువంటి ప్రకృతి వైపరీత్యా చర్యల వలన మా బోర్డు వల్ల ఏవైనా డ్యామేజ్ జరిగితే ఆ డ్యామేజ్ ఖర్చు అడ్వర్‌టైజర్ గారు భరిస్తారు.

అడ్వర్‌టైజర్

Y. S. Babu

యజమాని

26/9

దొడ్ల కౌసల్యమ్మ ప్రభుత్వ
మహిళా కళాశాల ప్రిన్సిపల్